క్లుప్తంగా

హెచ్ఆర్‌సీ చైర్మన్‌కు సన్మానం



షమీమ్ అక్తర్‌ను సన్మానిస్తున్న తహసీల్దార్

డిండి : మండల కేంద్రంలోని డిండి ప్రాజెక్టును హెచ్ఆర్‌సీ చైర్మన్ షమీమ్ అక్తర్ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ అంజనేయులు ఆయనకు స్వాగతం పలికి సన్మానించారు.

శ్యామ్ ప్రసాద్ ముఖర్జీకి నివాళి



శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

దేవరకొండ : శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతిని ఆదివారం దేవరకొండలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు.1901 జూలై 06న కలకత్తాలో జన్మించిన దేశభక్తి ఉన్న గొప్ప రాజకీయ వేత్తగా ఆయన ఎదిగారని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వస్కుల సుధాకర్, కర్నాటి సురేష్, బెజవాడ శేఖర్, నక్క వెంకటేశ్, నేతాళ్ల వెంకటేష్, సహదేవుడు, బిక్కు, తదితరులున్నారు.

ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలి



తిరుమలగిరి : దేవాలయాల ఆర్చీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

తిరుమలగిరి(నాగార్జునసాగర్): ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకొని, ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని నాయకునితండాలో నూతనంగా నిర్మించిన దత్తాత్రేయ స్వామి, వెంకటేశ్వరస్వామి దేవాలయాల ఆర్చీలను సాగర్ సీఐ శ్రీను నాయక్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఆలయాల్లో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కోటిరెడ్డి మాట్లాడారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సాగర్ సర్కిల్ సీఐ శ్రీను నాయక్, నాయకులు రమణరాజు, పెద్దిరాజు, కొండా నాయక్, సక్రు నాయక్, నాగేందర్, హాతీరాం, బిక్షాలు, ముని, శౌరీ తదితరులు పాల్గొన్నారు.


నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు



వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్ఐ

కొండమల్లేపల్లి : వాహనదారులు నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు అని కొండమల్లేపల్లి ఎస్ఐ అజ్మీరా రమేష్ అన్నారు. కొండమల్లేపల్లి మండల కేంద్రంలో వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనాలకు సంబంధించిన ధ్రువీకరణ లేని వాహనాలకు జరిమానా విధించినట్లు తెలిపారు. ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపినా, అతి వేగంతో నడిపినా చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ తనిఖీలలో పోలీసు సిబ్బంది రాము, విజేందయర్‌రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బాసర ట్రిపుల్‌ఐటీకి విద్యార్థిని ఎంపిక



విద్యార్థినిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

మిర్యాలగూడ అర్బన్ : బాసర ట్రిపుల్ ఐటీ ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సుకు మిర్యాలగూడ మండలం తుంగపాడు ఆదర్శ పాఠశాల విద్యార్థిని లౌకిక ఎంపిక అయిందని ప్రిన్సిపల్ ఎల్.రజిత తెలిపారు. శనివారం ప్రకటించిన ఫలితాల్లో విద్యార్థిని లౌకిక ఎంపికైందన్నారు. పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థినిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుట్టుగా గుడుంబా తయారీ

- అటవీ భూముల్లో సారా తయారీ కేంద్రాలు
- నామమాత్రంగా పోలీసుల తనిఖీలు
- అవగాహన కల్పించినా మారని తీరు

త్రిపురారం : మండలంలోని తండాల్లో నాటు సారా గుప్పుమంటుంది. ఎక్సైజ్ అధికారులు, పోలీసుల నామమాత్రపు తనిఖీలు చేస్తూ వీరికి అండగా ఉంటున్నాయని విమర్శలు వెల్లువెత్తున్నాయి. అధికారులు ఎప్పుడో ఒక్కసారి వచ్చి హడావిడి చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. తండాల్లో తయారైన సారా గ్రామీణ ప్రాంతాల్లో పాటుగా మండల కేంద్రానికి కూడా సరఫరా అవుతుంది. గ్రామాల్లో విచ్చలవిడిగా వెలిసిన పలు బెల్టుషాపుల మాటునా నాటు సారాని కూడా విక్రయిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. మండలంలోని బడాయి గడ్డ, డోంకతండా, రూప్లతండా, కుంకుడు చెట్టుతండా, లచ్యతండా, పలుగుతండా, కాపువారి గూడెం, లోక్యా తండా, అప్పలమ్మ గూడెం, మాటూర్, రాగడప, లచ్య తండా, పలుగు తండా, కాపువారి గూడెం, లోక్యాతండా గ్రామాల పరిధిలోని అటవి భూముల్లో నాటు సారా తయారీ దందా జోరుగా సాగుతుంతనే గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ తండాలు ప్రత్యేకంగా అటవి భూములకు సమీపంగా ఉండడంతో అటవీ భూముల్లో చెట్ల పొదలను సారా తయారీకి కేంద్రాలుగా ఏర్పాటు చేసుకొని దందా సాగిస్తున్నట్లుగా తెలుస్తుంది. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం తండాల్లో ఉన్న సారా తయారీ కేంద్రాలపై తూతూ మంత్రంగా దాడులు చేస్తూ ఒక్కరిపై ఇద్దరిపై కేసులు నమోదు చేస్తూ చేతులు దులుపుకుంటున్నారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పలు సందర్భాల్లో ఎక్సైజ్ శాఖ పోలీపులు నాటు సారా తయారీ చేయవద్దని అవగాహన కార్యక్రమాలు నిర్వహించినా తయారీదారుల తీరు మారడంలేదని మండల వాసులు వాపోతున్నారు.



బెల్లం విక్రయాలపై తనిఖీలు శూన్యం

మండలంలోని తండాలలో నాటు సారా తయారీ దందా జోరుగా సాగుతున్నా నాటు సారా తయారీకి వినియోగించే బెల్లం నిల్వలపై మాత్రం అధికారులు తనిఖీలు చేసిన దాఖలాలు లేవు. మండల కేంద్రంలోని పలు దుఖానాల్లో బెల్లం నిల్వలు ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడంతో బెల్లం వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుంది. ఎక్కడైనా తనిఖీల్లో పట్టుబడినా భయటకు పొక్కకుండా వ్యాపారులు జాగ్రత్తలు పడుతున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ప్రధాన వ్యాపార కేంద్రాలైనా మిర్యాలగూడ, దామరచర్ల, అడవిదేవులపల్లి మండలాలు త్రిపురారం మండలానికి అతి సమీపంలో ఉండడంతో సారా తయారీకి అవసరమైన బెల్లం, సామగ్రి అక్కడి నుంచి కూడా సరఫరా సాగుతోంది. మండలంలో పూర్తి స్థాయిలో గుడుంబా నియంత్రణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రతి గ్రామంలో సారా అమ్మకం కేంద్రాలు

మండల వ్యాప్తంగా 32 గ్రామాల్లో నాటు సారా యథేచ్ఛగా అమ్ముతున్నారు. గతంలో మాదిరిగా గ్రామాల్లో పోలీసులు పెట్రోలింగ్ చేయకపోవడంతో నాటు సారా అమ్మకం దందా సాగుతోంది. కొన్ని గ్రామాల్లో వీధికి ఒక్కటి చొప్పున ఉన్నట్లు తెలుస్తుంది. త్వరలో గ్రామ పంచాయతీల ఎన్నికలు సైతం వచ్చే అవకాశం ఉన్నందున నాటు సారా తయారీ, అమ్మకాన్ని అదుపులోకి తేకపోతే గ్రామాల్లో అల్లర్లు జరిగే ప్రమాధం పొంచి ఉంది. ముందస్తుగానే మండలంలోని అటవి ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టడం వల్ల సారా తయారీని అడ్డుకొవచ్చు.

సారా తయారీని అరికట్టాలి



అధికారులు సారా తయారీ స్థావరాలపై నామ మాత్రంగా ధాడులు చేసి వదిలేయడంతో మళ్లి కొనసాగిస్తున్నారు. కొన్ని బెల్టు షాపుల్లో కూడా సారాను విక్రయిస్తున్నారు. అధికారులు అప్పుడప్పుడు కాకుండా పూర్తి స్థాయిలో తనిఖీలు చేసి నాటు సారా తయారీని మండలంలో పూర్తి స్థాయిలో అరికట్టాలి.

– రెమడాల రమేష్, త్రిపురారం

బెల్లం నిల్వలపై తనిఖీలు చేపట్టాలి



అధికారులు సారా బట్టీలపైనే కాకుండా దుఖాణాల్లో నిల్వ ఉంచే బెల్లం నిల్వలపై కూడా విస్తృతంగా తనిఖీలు చేయాలి. దాడులు చేసినా ఎలాంటి కేసులు నమోదు చేయకుండా వదిలేయడతో తిరిగి మళ్లీ సారా తయారీ చేస్తున్నారు. ఇప్పటికైనా పట్టుబడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఎక్సైజ్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలి.

– కిలారి సైదులు, బెజ్జికల్

జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు ఇస్తాం

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ టౌన్ : అర్హులైన జర్నలిస్టులందరికీ ఆగస్టు 15వ తేదీలోగా ఇంటి స్థలాలు ఇప్పించి జర్నలిస్టులకు ఇచ్చిన మాటను నిలుపుకుంటానని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని నల్లగొండ రోడ్డులో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భవనంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ నియోజకవర్గ స్థాయి జనరల్ బాడీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. తాను సామాజిక సేవ నుంచి ఎదిగానని, జర్నలిస్టుల సహకారంతోనే ఎమ్మెల్యేగా గెలిచానన్నారు. ఎన్నికల సమయంలో జర్నలిస్టులకు ఇచ్చిన హామీ ప్రకారం జర్నలిస్టులందరికీ ఇల్లు ఇళ్ల స్థలాలు ఇప్పిస్తానన్నారు. అవాస్తవాలు రాసి ప్రజలను తప్పుదొవ పట్టించవద్దన్నారు. సామాజిక కార్యకర్తగానే తాను రాజకీయాల్లోకి రావవడం జరిగిందని, ఇప్పుడిప్పుడే రాజకీయం గురించి నేర్చుకుంటున్నాన్నారు. మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్‌రాజు మాట్లాడుతూ నియోజకవర్గంలో శాంతిభద్రతలు కాపాడేందుకు జర్నలిస్టులు సహకరించాలన్నారు. సమాజంలో జరుగుతున్న ఆసాంఘిక కార్యక్రమాలు. అవినీతి, అక్రమాలు తమ దృష్టికి తీసుకువస్తే వాటిని అరికట్టేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. అనంతరం పలువురు జర్నలిస్టులను ఎమ్మెల్యే, డీఎస్పీలు సత్కరించారు. అదే విధంగా ఎమ్మెల్యే, డీఎస్పీలను పలువురు జర్నలిస్టులు సత్కరించారు. జిల్లా అధ్యక్షుడు అయ్యూబ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సీనియర్ జర్నలిస్టులు ఖాజాహమీదుద్దీన్, వాడపల్లి రమేష్, తెలంగాణ మట్టిమనిషి వేనేపల్లి పాండురంగారావు, ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు జి. వెంకన్న, జాతీయ కమిటీ సభ్యుడు గుండా మహేష్, ఖాజానాజీముద్దీన్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, అజహర్, ఫెడరేషన్ నియోజకకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు మంద సైదులు, జయరాజు, ఇలియాస్, నాగయ్య, తదితరులున్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం



ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు

హాలియా : ఉచితంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందేందకు కృషిచేస్తున్న లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు చిట్టిపోలు యాదగిరి అన్నారు. ఆదివారం పట్టణంలో ది లయన్స్ క్లబ్, ఆదిత్య ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత చెవి, ముక్కు, గొంతు వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇలాంటి వైద్య శిబిరాలు పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. వైద్య శిబిరానికి సహకరించిన ఆదిత్య ఆస్పత్రి ఎండీ డాక్టర్ నులక రవీందర్‌రెడ్డి, డాక్టర్ కర్ణ రవీందర్‌రెడ్డిని అభినందించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 100మంది ప్రజలు పాల్గొనగా వారికి వివిధ వైద పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హాలియా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వీరమల్ల శ్రీనివాస్, కార్యదర్శి సక్రునాయక్, కోశాధికారి రామకృష్ణ, సభ్యులు నులక వెంకట్‌రెడ్డి, బాలకృష్ణ, రాము, రామాంజిరెడ్డి, కృష్ణయ్య, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, సంతోష్, వెంకట్రాంరెడ్డి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి వేడుకలు



హాలియా : వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



నాగార్జునసాగర్ : సత్యనారాయణస్వామి ఆలయంలో సామూహిక వ్రతాలు చేస్తున్న భక్తులు

హాలియా : హిందువులకు పరమపవిత్రమైన తొలి ఏకాదశి వేడుకలను ఆదివారం అనుముల మండలంతోపాటు హాలియా మున్సిపాలిటీ పరిధిలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం, శివాలయానికి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. తొలి ఏకాదశి ఉత్సవాల సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి తరలి వచ్చి సామూహిక పూజలు, అర్చనలు, తమలపాకులతో అభిషేకాలు నిర్వహించారు.

భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

నాగార్జునసాగర్ : తొలిఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం సాగర్ తీరంలోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. కృష్ణాతీరంలో భక్తులు అభ్యంగనస్నానాలు చేసి కృష్ణమ్మకు పసుపు,కుంకుమలు వాయినమిచ్చారు. జలాశయం తీరంలోని కాత్యాయిని సమేత శ్రీఏలేశ్వర మల్లికార్జునస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. రమాసహిత సత్యనారాయణస్వామి ఆలయంలో ప్రత్యేకంగా భక్తులు సామూహిక వ్రతాలు నిర్వహించారు.

దేవరకొండ : తొలి ఏకాదశి వేడుకలను ఆదివారం దేవరకొండలో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. వేకువజాము నుంచే పట్టణంలోని ఆయా దేవాలయాలకు భక్తులు పొటెత్తారు. తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవాలయాలను ప్రత్యేకంగా అలంకరించారు. పట్టణంలోని ఖిల్లాకు చుట్టు పక్కన ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆయా దేవాలయాల కమిటీ సభ్యులు చర్యలు చేపట్టారు.

కొండమల్లేపల్లి : తొలి ఏకాదశి పర్వదినాన్ని కొండమల్లేపల్లి మండల ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈసందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక చౌరస్తా వద్ద గల సీతారమచంద్రమౌళీశ్వర అయ్యప్ప స్వామి దేవాలయంలో సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రావుల సత్యనారాయణ, పరమేష్, అలయ పూజారులు పాల గణపతి శర్మ, జయప్రకాశ్‌శర్మ భక్తులు పాల్గొన్నారు.

సొంతింటి కలను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్‌దే

- సాగర్ ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

తిరుమలగిరి(నాగార్జునసాగర్): కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిన్నర కాలంలోనే ఇందిరమ్మ ఇళ్లను నిర్మించిన ఘనత తమకే దక్కుతుందని ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని నాయకునితండాలో దత్తాత్రేయ స్వామి, వెంకటేశ్వరస్వామి ఆలయ నూతన ఆర్చిని ఆయన ప్రారంభించారు. అనంతరం నాయకునితండాలో పైలెట్ ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు, కుల, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలో అర్హులైన వారిని గుర్తించి వారికి ఇళ్లను మంజూరు చేసినట్లు చెప్పారు. గ్రామాల్లో అర్హులుగా ఉండి ఇందిరమ్మ ఇళ్ల జాబితాలలో పేర్లు లేనట్లయితే వారికి కూడా ఇళ్లు నిర్మించే బాధ్యత తీసుకుంటామని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని ఒక్కోక్కటిగా నెరవేర్చుతున్నామని ఆయన తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న ప్రజాప్రభుత్వానికి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో హాలియా ఏఎంసీ వైస్ చైర్మన్ కాంసాని చంద్రశేఖర్ యాదవ్, మాజీ ఎంపీపీ ఆంగోతు భగవాన్ నాయక్, నాయకులు లాలు నాయక్, ముని నాయక్, కొండలు, హచ్చు, శౌరి, బిక్కు, నాగేందర్, బిచ్యాలు, దేవుజా,స్వామి, మోతీ, మధు, సక్కు పాల్గొన్నారు.



నాయకునితండాలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇ ంటిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

‘మినా’ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

మిర్యాలగూడ టౌన్ : బీసీ, ఎస్టీ, ఎస్సీ విద్యార్థులకు ఇబ్బందులకు గురిచేస్తున్న మినా ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని బీఎల్ఎఫ్ రాష్ట్ర నేత వస్కుల మట్టయ్య, మాలమహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి కోరారు. ఆదివారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మహబూబ్‌నగర్ జిల్లా అడ్డాకరల్ మండలం రాచాల గ్రామానికి చెందిన మబ్బు చందన అనే విద్యార్థినికి మాయమాటలు చెప్పి ఇంజనీరింగ్‌లో చేర్పించుకొన్నారని తెలిపారు. ఆ విద్యార్థినికి ఇంజనీరింగ్ ఇష్టం లేక డిగ్రీలో చేరేందుకు సర్టిఫికెట్లు అడిగితే ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. ఈ విషయంపై అధికారులు సమగ్ర విచారణ జరిపించి విద్యార్థినులకు అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్న కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు గొప్పని నగేశ్, సురేష్, నాగేశ్వర్‌రావు, రవీందర్ నాయక్, సైదా నాయక్, సంఘం జిల్లా అధ్యక్షులు మహేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందిస్తాం



ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న టీపీసీసీ ఉపాధ్యక్షుడు మల్లయ్య

మాడుగులపల్లి : మండలంలోని అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని టీపీసీసీ ఉపాధ్యక్షుడు కొండేటి మల్లయ్య అన్నారు. ఆదివారం మండలంలోని గజలాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాల కోసం స్థానిక అధికారులు, నాయకులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చింతరెడ్డి సైదిరెడ్డి, పోలగోని సైదులు, ఉగ్గిడి సత్యనారాయణ, కొండ భాస్కర్, కొండేటి శంకర్, నాగాచారి, సింగం కార్తీక్, పోలగోని వెంకటయ్య, మట్టయ్య, రామ్మూర్తి, ఏతి జ్యోతి, గ్రామ కార్యదర్శి శ్రవణ్‌రెడ్డి, లబ్దిదారులు సంధ్య, బారి మంగమ్మ, కొడూరి లక్ష్మమ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా

ఆపదలో ఉన్న కార్యకర్తలందరికీ తాను అండగా ఉంటానని టీపీసీసీ ఉపాధ్యక్షుడు కొండేటి మల్లయ్య అన్నారు. మండలంలోని కన్నెకల్ గ్రామానికి చెందిన ఇరుగంటి రాణి అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఆయన ఆదివారం గ్రామానికి చేరుకొని ఆమె నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందించి ఏ ఆపద వచ్చినా తాను అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ధర్మాపురం మాజీ సర్పంచ్ చింతరెడ్డి సైదిరెడ్డి, కన్నెకల్ మాజీ సర్పంచ్ కామేపల్లి వెంకన్న, నాయకులు పగిళ్ల వెంకటేశ్వర్లు, కొండేటి శంకర్, కొండ భాస్కర్, శ్రీరాములు, సతీష్, చెన్నయ్య, కర్ణాకర్, చలమంద, నరేష్, సతీష్, మల్లయ్య తదితరులు ఉన్నారు.

యాదవ మహాసభ కార్యదర్శిగా సైదయ్య



నియామక పత్రం అందుకుంటున్న సైదయ్య

నిడమనూరు : అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శిగా మండలంలోని సూరేపల్లి గ్రామానికి చెందిన జానపాటి సైదయ్య యాదవ్ ఎన్నికయ్యారు. ఆదివారం సైదులు యాదవ్‌కు నియామకపత్రాన్ని యాదవ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ యాదవ్ , రాష్ట్ర అధ్యక్షుడు చింతల రవీంద్రనాథ్ యాదవ్, జిల్లా అధ్యక్షులు ముచర్ల ఏడుకొండలు యాదవ్, కడారి అంజయ్యా యాదవ్ అందజేశారు.

సార్వత్రిక సమ్మె పోస్టర్ ఆవిష్కరణ

మిర్యాలగూడ అర్బన్ : ఈ నెల 9న నిర్వహించనున్న దేశ వ్యాప్త సార్వత్రి సమ్మెను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మె వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ సయ్యద్, నాయకులు ఎండీ.అస్గర్, శ్రీనివాసరాజు, వెంకన్న, శివ, చక్రి, రఫి, గోపా తదితరులు పాల్గొన్నారు.

నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి



సమావేశంలో పాల్గొన్న వామపక్ష నాయకులు

మిర్యాలగూడ : కార్మికులకు వ్యతిరేకంగా కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని పలువురు నాయకులు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించగా సీపీఎం మండల కార్యదర్శి వినోద్ నాయక్, సీపీఐ మండల కన్వీనర్ ఉదయ్‌కుమార్, సీఐటీయూ మండల కార్యదర్శి దయానంద్‌లు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో లింగానాయక్, అక్కెనపల్లి సైదులు, ఎం.సైదులు, ఎస్‌కె.సుభాని పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక మొహర్రం



అడవిదేవులపల్లి : మొహర్రం సందర్భంగా పీర్లు ఊరేగిస్తున్న భక్తులు

పెద్దవూర : త్యాగానికి ప్రతీకగా కుల, మతాలకు అతీతంగా జరుపుకునే మొహర్రం పండుగ చివరి రోజైన ఆదివారం మొహర్రం గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఆదివారం వేకువ జామున సవార్లను ఎత్తుకున్న భక్తులు అగ్ని గుండాల నుంచి వెళ్లారు. అనంతరం సవార్లను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో కాటేపల్లి వెంకటయ్య, కోమళ్ల సత్యనారాయణ, రవి, శ్రీరాములు, అంజిరెడ్డి, ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, వెంకట్‌రెడ్డి, రమేష్, నరహరి, సైదులు, యాదగిరి, సైదిరెడ్డి, పాల్గొన్నారు.

డిండి : మండలంలో గ్రామాల్లోని ప్రజలు ఆదివారం మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే మొహర్రం పండుగ భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా హలావ్ వద్ద ప్రజలు భక్తి పాటలతో ఆట ఆడిన తీరు పలువురుని ఎంతగానో ఆకట్టుకుంది. డప్పు చప్పుళ్లతో గ్రామ పురవీదుల గుండా తిరుగుతూ రాత్రి సవారి మడుగు వద్దకు పీర్లను తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో శ్రీనయ్య, సత్తయ్య, లక్ష్మయ్య, సైదులు, రమేష్, హబీబ్, రహీం, శ్రీను, రాములు ఉన్నారు.

కొండమల్లేపల్లి : మత సామరస్యానికి ప్రతీక మొహర్రం అని మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని గుమ్మడవెల్లి గ్రామంలో నిర్వహించిన పీర్ల ఊరేగింపులో ఆయన పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్‌పల్లా ప్రవీణ్, ఎల్గూరి వల్లపు రెడ్డి, మారం రవీందర్‌రెడ్డి, కేసాని లింగారెడ్డి, వేముల రాజు, ఇస్లావత్ రాజు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : మండల కేంద్రంలో ఆదివారం మొహర్రం పర్వదినం సందర్భంగా పీర్లు ఉరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు మొక్కులు చెల్లించుకొని తమ భక్తిని చాటుకున్నారు.



డిండి: అలావ్ వద్ద దులా ఆడుతున్న భక్తులు



కొండమల్లేపల్లి : పీర్ల వద్ద ప్రార్థన చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్, తదితరులు

జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు కృషిచేయాలి



పెద్దవూర : జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు, నాయకులు



దేవరకొండ : జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

దేవరకొండ : భారత తొలి ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కంబాలపల్లి వెంకటయ్య పిలుపునిచ్చారు. ఆదివారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చినట్లు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో పోతెం సహదేవుడు, కొండ్రపల్లి రమేష్, జాని, శేఖర్, నాగరాజు, శివ, వెంకటయ్య, తదితరులున్నారు.

పెద్దవూర : భారతదేశ మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి వేడుకలను విగ్రహాల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి తహసీల్దార్ శ్రీనివాస్, విగ్రహాల నిర్మాణ వ్యవస్థాపక అధ్యక్షుడు దళితరత్న పులిమాల కృష్ణారావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అభి, నాయకులు బొంగరాల వెంకటేశ్వర్లు, వెంకటయ్య, దేవదాసు, రామకృష్ణ, మోహన్,దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు, ఉపాధ్యాయులు

వేములపల్లి : మండలంలోని సల్కునూరు క్రాస్‌రోడ్డు వద్ద గల శ్రీవిద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో 2006–07 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పాఠశాలలో గత స్మృతులను గుర్తు చేసుకొని సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంటోజు శ్రీనివాసచారి, గాదె శ్రీనివాస్‌రెడ్డి, బొమ్మకంటి నరసింహా, వీరమల్ల అజంయ్య, నాగయ్య, మురళి, విద్యార్థులు భిక్షం, శేఖర్, రవి, శోభన్‌బాబు, హరికృష్ణ, సాయిరాం, రమాదేవి, మాధవి, కల్పన తదితరులు పాల్గొన్నారు.